
సరదాకి
మంగు
రాజగోపాల్

# సరదాకి

**మంగు రాజగోపాల్**

ముఖచిత్రం: **శ్రీ బాపు**

© రచయితవి

మొదటి ముద్రణ: ఫిబ్రవరి, 2012

కాపీలు: 1000

వెల: రూ. 150/-

డిజైనింగ్ & ప్రింటింగ్
**హిమాలయ గ్రాఫిక్స్**
చిక్కడపల్లి, హైదరాబాద్. ఫోన్: 66100227

బ్యాక్ కవర్ (గ్రాఫిక్స్): **బాలు ముదపాక**

*ప్రతులకు:*
విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు
ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు

# ఇది... ...ఇక్కడ


| | | |
|---|---|---|
| 1. | జంగల్ కో 'జానా' | 1 |
| 2. | పులిరాణి తిండిపురాణం | 4 |
| 3. | కళ్లు తెరవరా నరుడా! | 6 |
| 4. | దువ్వమని నన్నడగవలెనా...! | 8 |
| 5. | తానే మారెనా...! | 10 |
| 6. | భూభాగోతం | 13 |
| 7. | తొలి నే కొట్టిన డబ్బా ఫలమూ... | 16 |
| 8. | సొమ్ములు పోనాయండి | 19 |
| 9. | దోమాసుర సంహారం | 22 |
| 10. | దోమాయణం | 24 |
| 11. | రింగ్... ట్రింగ్...! | 27 |
| 12. | అఖిలపక్ష సంగీత సభ | 30 |
| 13. | కౌన్ బనేగా 'లోకల్' పతి | 32 |
| 14. | అంతా మనమంచికే! | 35 |
| 15. | ఆర్టీసీ సమ్మె జతదినోత్సవం | 38 |
| 16. | సుయోధనుడి సుద్దులు | 41 |
| 17. | క్యా 'శీను' హై! | 44 |
| 18. | నేనే డిప్యూటీ సిఎం! | 47 |
| 19. | తప్పెవరిది? | 50 |
| 20. | ప్లీనరీ సీనరీ | 53 |
| 21. | మైసూరాయణం | 56 |
| 22. | ప్లీనరీ సందేశం | 59 |
| 23. | అయినను, పోయి రావలయు హస్తినకు... | 62 |
| 24. | రా... రమ్మని | 66 |
| 25. | కిచిడీ బడ్జెట్ | 69 |
| 26. | రాజ్యసభాయ నమః | 71 |
| 27. | ఉభయతారకం | 74 |
| 28. | దేవరహస్యం | 77 |
| 29. | జై తీర్థయాత్ర | 81 |
| 30. | నగుమోము గనలేని... | 84 |
| 31. | వాగ్గేయకారుల విలాపం | 87 |
| 32. | సామాన్యుడూ... సత్యపీఠం | 90 |
| 33. | కాకినైనా కాకపోతిని | 94 |
| 34. | పెద్దాయన ముచ్చట | 97 |
| 35. | మహాగోడు | 100 |
| 36. | మద్యప్రదేశ్ | 103 |

| | | |
|---|---|---|
| 37. | పొత్తు తిరుగుడు పూలు | 106 |
| 38. | తాతలు దిగొచ్చారు! | 109 |
| 39. | దోమాభిషేకం | 112 |
| 40. | దురదృష్టజాతకుడు | 115 |
| 41. | ప్రేమా, పిచ్చీ ఒకటే! | 117 |
| 42. | మూడు దృశ్యాలు | 120 |
| 43. | మము పాలింపగ... | 124 |
| 44. | అందరూ అందరే! | 128 |
| 45. | నవ్వుల వరద | 131 |
| 46. | నర - బలి | 134 |
| 47. | అమ్మ చెప్పింది | 137 |
| 48. | భక్త గద్దరు | 140 |
| 49. | మనసు మాట వినదు | 144 |
| 50. | దేవుడి పాలన | 147 |
| 51. | మా తెలుగు తల్లికీ ముళ్లపూదండ! | 150 |
| 52. | ఓ... 'కళ'ంకితా! | 153 |
| 53. | సెంటిమెంట్ | 156 |
| 54. | సత్తెకాలపు సత్తెన్న | 159 |
| 55. | 'ఇడుముల'పాయ ఎస్టేట్ | 162 |
| 56. | కలలోనే ఒక మెలకువగా... | 165 |
| 57. | ఈ గాలి నాదిరా! | 171 |
| 58. | మేధకాలవ మథనం | 174 |
| 59. | అన్నదమ్ముల అనుబంధం | 177 |
| 60. | ఈ ఉత్సవం చాలా హాట్ గురూ! | 181 |
| 61. | రావణబ్రహ్మ ముహూర్తం | 187 |
| 62. | సత్యాగ్నిహోత్రం | 190 |
| 63. | సభాపర్వం | 193 |
| 64. | ఉగాది జతదినోత్సవం | 198 |
| 65. | కాదు సుమా, కథ కాదు సుమా! | 202 |
| 66. | సమయానికి తగు మాటలాడెనే! | 205 |
| 67. | నష్టచతుష్టయం | 208 |
| 68. | అందరూ 'మహా'నుభావులు | 211 |
| 69. | మోహనరాగ'మహా' | 214 |
| 70. | ఎంత నాటు ప్రేమయో! | 217 |
| 71. | స్వర్గంలో ఎన్టీఆర్ | 220 |
| 72. | కాపాలుడు - భూపాలుడు | 223 |
| 73. | దిష్టిబొమ్మణి | 228 |
| 74. | అనంతం | 231 |

| | | |
|---|---|---|
| 75. | ఆపరేషన్ యుగంధర్ | 234 |
| 76. | కడిగిన వేళనె చూడాలీ... | 244 |
| 77. | ముదిగొండ (ఫై)రింగ్ టోన్స్ | 247 |
| 78. | ఎవరి కోసరం... ఎవరి కోసరం | 252 |
| 79. | ఎడతె'గని' ముచ్చట్లు | 255 |
| 80. | నీ పేరు తలచినా చాలు..! | 258 |
| 81. | ఆ ఒక్కటీ ఉంటే చాలు | 262 |
| 82. | అప్పారావూ.. ఆత్మహత్యా.. | 265 |
| 83. | రాముడేమన్నాడోయ్! | 268 |
| 84. | భద్రం... కొడుకో! | 271 |
| 85. | అర'చేతి'లో వైకుంఠం | 274 |
| 86. | దసరా (కా)వేషాలు | 277 |
| 87. | గజేంద్రమోక్షం | 281 |
| 88. | కొంచెం ఉప్పు... కొంచెం కారం | 285 |
| 89. | 'సత్య' హరిశ్చంద్ర | 289 |
| 90. | సభాపర్వంలో పడకసీను | 293 |
| 91. | మా నిజాం రాజు... తరతరాల మోజు | 299 |
| 92. | మూడో ప్రత్యామ్నాయం | 303 |
| 93. | ఒక్క మగాడికి ఓటెయ్యి బాసూ! | 307 |
| 94. | చిరుబుకు, చిరుబుకు రైలే! | 312 |
| 95. | (చీ)పురుషోత్తమ సేవ | 315 |
| 96. | చవటాయను నేనూ! | 318 |
| 97. | ఆ విధంగా ఆగే బఢ్‌నా హై! | 321 |
| 98. | పాచికా పట్టాభిషేకం | 324 |
| 99. | మేఘాలలో తేలిపొమ్మన్నది...! | 328 |
| 100. | చిత్రం... భళారే వి'చిత్రం' | 332 |
| 101. | మామా... చంద్రమామా | 335 |
| 102. | రాద్ధాంత కర్త... ఖర్మ... క్రియ | 341 |
| 103. | తెలుగు ప్రణబ్ కమిటీ | 345 |
| 104. | మెగా మథనం | 349 |
| 105. | మెగా క్లయిమాక్స్ | 353 |
| 106. | హలో... డాక్టర్... హార్టు మిస్సాయే...! | 358 |
| 107. | ట్వింకిల్... ట్వింకిల్... మెగాస్టార్! | 363 |
| 108. | తిట్టాలని ఉంది...! | 369 |
| 109. | బాబు ఎత్తని అవతారం | 374 |
| 110. | ఇన్‌ఫ్రంట్... క్రోకడైల్స్ ఫెస్టివల్! | 378 |
| 111. | కొక్కొరోక్కో! | 383 |



# జంగల్‌లో 'జానా'

'**మా**వోయిస్టులు పిలిస్తే అడవుల్లోకి వెళ్తా' అని ప్రకటించిన హోంమంత్రి జానారెడ్డిగారికి నాలుగు రోజులు తిరక్కముందే మావోయిస్టులనించి ఆహ్వానం వచ్చింది, చర్చలకు అడవులకి రమ్మని.

సరేనని ఒప్పుకుని హోంమంత్రి బిస్కట్లు, స్నాక్స్ సరంజామా అన్నీ సిద్ధం చేసుకుని, మందీమార్బలంతో, మీడియా ప్రతినిధులతో అడవులకి బయల్దేరాడు. అందరూ ఆ స్పాట్‌కి చేరుకున్నారు. చెప్పినట్టే మావోయిస్టు ప్రతినిధి బైక్‌మీద వారి దగ్గరికి చేరుకున్నాడు. ఒక్కర్నే బైక్ వెనకాల కూర్చోమన్నాడు.

అందరి మొహాల్లో ఆదుర్దా, ఆందోళన గమనించిన హోం మంత్రి "నాకేం ఫర్వాలేదు. అందరూ నిష్చింతగా ఉండండి. శమష్యని షాంతియుతంగా పరిష్కరించి, షాయంత్రానికల్లా వచ్చేస్తా" అని భరోసా ఇచ్చి బైక్ ఎక్కాడు.

గంట ప్రయాణం తర్వాత అన్నల స్థావరానికి చేరుకున్నారు. మావోయిస్టు నాయకులు హోంమంత్రికి సాదరంగా స్వాగతం చెప్పారు.

"మరి, మనం చర్చలు ప్రారంభిద్దామా?" అని అడిగాడు హోంమంత్రి.

"అలాగే... ఎండన పడి వచ్చారు. ముందు కాస్త ఎంగిలి పడండి. ఆనక కూర్చుందాం" అన్నారు మావోయిస్టులు.

కతికితే అతకదన్నాడు హోంమంత్రి. ఇదేమన్నా పెళ్ళిసంబంధమా అని వేళాకోళమాడారు మావోయిస్టులు. పెళ్ళిసంబంధం కాకపోయినా సత్సంబంధాల కోసమే నన్నాడు హోంమంత్రి. ఇలా భోజనం గురించి కాస్సేపు చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో మావోయిస్టులు విజయం సాధించారు. భోజనం చెయ్యడానికి హోంమంత్రి అంగీకరించాడు.

అందరూ జంబుఖానా మీద కూర్చున్నారు.

"క్షమించాలి. గెస్ట్‌హౌస్‌లు, డైనింగ్ టేబిళ్ళు, జింజర్ చికెనూ, గోంగూర

# 3.
# కళ్లు తెరవరా నరుడా!



వైఎస్, చంద్రబాబు, కేసీఆర్, డిటెక్టివ్ యుగంధర్ కలిసి ఓసారి సరదాగా అడవికి పిక్నిక్‌కు వెళ్లారు.

పగలంతా అడవిలో తిరిగి, రాత్రి ఓ చోట టెంటు వేసుకుని, భోంచేసి, కబుర్లు చెప్పుకుంటూ నిద్రపోయారు.

ఓ రాత్రి వేళ డిటెక్టివ్ యుగంధర్ ఉలిక్కిపడి లేచి మిగతా ముగ్గుర్నీ తట్టి లేపాడు.

"రాజశేఖరరెడ్డిగారూ, ఈ రాత్రివేళ వెన్నెల విరగకాస్తున్న వినీలాకాశంలో, తళుకులీనుతున్న తారల్ని చూస్తుంటే మీకేమనిపిస్తోంది?" గంభీరంగా అడిగాడు యుగంధర్.

రాజశేఖరరెడ్డిగారికి ఆవేశం వచ్చింది.

"అయ్యా యుగంధర్‌గారూ! నాకు మీరు చెప్పిన వెన్నెల కనబడటం లేదండీ. తారలూ, తళుకుబెళుకులూ కూడా కనబడటం లేదండీ. నాకు కేవలం మేం తలపెట్టిన ప్రాజెక్టులూ, పథకాలే కనబడుతున్నాయి... ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీగార్ల దివ్యస్వరూపాలే కనబడుతున్నాయి.. అయ్యా, యుగంధర్‌గారూ, గత ప్రభుత్వ హయాంలో చితికిపోయిన రైతన్నలే నాకీనాడు ఆకాశంలో కనిపిస్తున్నారని మనవి చేసుకుంటున్నాను" అన్నాడాయన.

"మరి మీకో చంద్రబాబుగారూ?" అడిగాడు యుగంధర్.

చంద్రబాబు కొంచెం దగ్గి, గొంతు సవరించుకున్నాడు.

"చూడండి బ్రదర్. గౌరవనీయులు రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్టు నాక్కూడా ఆయన ప్రాజెక్టులు కనిపిస్తున్నాయి. వాటితోపాటే వాటి వెనక ఉన్న అంతులేని అవినీతి కనిపిస్తోంది. కోట్లు మింగుతున్న మంత్రులూ, కంట్రాక్టర్లూ కనిపిస్తున్నారు. ఆ విధంగా ఇంకా ముందుకు పోతా ఉంటే, వీధికో మద్యం షాపు, పూటకో కోర్టు తీర్పు, కరెంటు తీగల మీద ప్రజలు ఆరేసుకున్న బట్టలూ అన్నీ కనిపిస్తున్నాయి."

# 5.
# తానే మారెనా...!



చంద్రబాబుకి నిద్రపట్టడం లేదు. అశాంతిగా మంచంమీద దొర్లుతున్నాడు. కళ్లు తెరిచినా, మూసినా సహచరుల మాటలే చెవుల్లో గింగురుమంటున్నాయి.

“బాబూ! మీరు మారాలి. పూర్తిగా మారిపోవాలి. ఇలా అయితే లాభం లేదు. మీరు మారాల్సిందే... మారాల్సిందే... మారాల్సిందే...”

చంద్రబాబు దిగ్గున లేచి నించున్నాడు. బాబులోంచి ఆత్మారాముడు బయటికి వచ్చి హితోపదేశం మొదలుపెట్టాడు.

“వింటున్నావా బాబూ! నువ్వు ఎంతో నమ్ముకున్న నీ వాళ్లే ఇప్పుడేమంటున్నారో వింటున్నావా? కోపం తెచ్చుకోకుండా శాంతంగా ఆలోచించు. నువ్వు మారాలి, మారాలి అని వాళ్లెందుకంటున్నారో ఒక్కసారి ఆలోచించు...”

చంద్రబాబులోంచి ఇంకో ఆత్మారాముడు బయటికి వచ్చి, మొదటి ఆత్మారాముడు మీద గయ్‌మన్నాడు.

“నోర్ముయ్... వెధవ ఉపదేశాలు కట్టిపెట్టు... బాబు ఎందుకు మారాలి? ఏం మారాలి? ఆ విషయం చెప్పకుండా మారాలి, మారాలి అంటూ నసపెట్టడం దేనికి? నువ్వు చెబుతున్న ఆ నాయకులెవరు? బాబు అధికారంలో ఉన్నప్పుడు ఒక్కడు కూడా కిమ్మనలేదేం? బాబు ఢిల్లీ లెవెల్‌లో నానా కష్టపడి సిబిఐ కేసులు కూడా ఎత్తించేస్తే కనీసం ఆ కృతజ్ఞత కూడా లేదేం వీళ్లకి?”

ఒకటో ఆత్మారాముడు నెత్తిమీద కొట్టుకున్నాడు.

“రాజకీయాలంటే అంతేనయ్యా బాబూ! ఎప్పుడో ఏదో సాయం చేశావని జన్మంతా నీకు రుణపడి ఉండాలంటే ఎలా చెప్పు... నా మాట విను... మీ వాళ్లు చెప్పినట్టే నడుచుకో! నువ్వు మారిపో!”

రెండో ఆత్మారాముడు వికటాట్టహాసం చేశాడు.

“తాతకి దగ్గులు నేర్పుతున్నావా? రాజకీయాలంటే బాబుకి తెలియదను కున్నావా? జిల్లాలో సమస్యలు పరిష్కరించుకోలేక ఆ నెపం బాబుమీద నెట్టేసి,



# ౭. భూభాగోతం

'ముత్యాలముగ్గు'లో రావుగోపాల్రావులా ఆకాశంవైపు చూస్తూ గంభీరంగా నించున్నాడు మంత్రి. ఆకాశం నిండా దట్టంగా మబ్బులు కమ్మి ఉన్నాయి. సూర్యుడు మబ్బుల చాటున దోబూచులాడుతున్నాడు.

"శక్రట్రీ" మంత్రి పిలిచాడు.

"యస్సార్, ఫైళ్లు పట్రమంటారా?" హడావుడి ప్రదర్శించాడు శక్రట్రీ.

"అబ్బా ... శక్రట్రీ! ఎప్పుడూ పనులూ, ఫైళ్లేనా? పరకడుపునే కాసింత పచ్చిగాలి పీల్చి ఆ పెత్తెక్ష నారాయణుడి సేవ జేసుకోవద్దూ" ఉపదేశం చేశాడు మంత్రి.

"యస్సార్."

"యస్సారు గాదు... కళ్లెట్టుకు సూడు. మబ్బులన్నీ ఆకాశాన్ని కబ్జా చేసినట్టు లేదూ... సూరీడు కూడా కబ్జా అయిపోయిన దేవుళ్లా బిక్కుబిక్కుమంటం లేదూ..."

"అద్భుతం సార్!" అన్నాడు శక్రట్రీ వినయ తన్మయంగా.

"ఆ... మడిసన్నాక కాసింత కబ్జా సూపుండాల... ఊరికే తిని తొంగుంటే గొడ్డుకీ, కబ్జాకోరుకీ తేడా ఏటుంటాదీ?" క్లాసు తీసుకున్నాడు మంత్రి.

"కరెక్టు సార్" అన్నాడు శక్రట్రీ చచ్చినట్టు.

మంత్రికి ఓ బ్రహ్మాండమైన ఊహ తట్టింది.

"అస్సరేగాని శక్రట్రీ... మనం ఆకాశంలో మబ్బులన్నీ కబ్జా చేసేస్తే ఎలా ఉంటుందంటావ్? శ్రీ సర్కారు వారు మేఘమథనం చేసేటప్పుడు ఒక్కో మబ్బునీ గజానికింత, మైలుకింతని బేరం పెట్టి అమ్మితే కోట్లు గడించొచ్చు కదా! ఎలా ఉంది మన అవిడియా?" అన్నాడు మంత్రి తన తెలివితేటలకి తానే మురిసిపోతూ.

"ఎక్సలెంట్ సార్! ఇప్పుడే ఆ మబ్బుల్ని పిలకట్టుకొచ్చి మన దొడ్లో కట్టెయ్యమంటారా?" అడిగాడు శక్రట్రీ వీర ఉత్సాహంగా.

మంత్రి క్షణం ఆలోచించాడు.

# 10.
# దోమాయణం



మంత్రి రోశయ్యగారి కర్తవ్యబోధతో కళ్లు తెరుచుకున్న మన్యంవీరులు దోమల్ని పట్టుకుని బండకేసి బాదడం మొదలుపెట్టారు. అయిదులక్షలమంది గిరిజనులు రోజూ తలా ఓ దోమని బంధించి బండబాదుడు బాదడంతో రోజుకి అయిదు లక్షల దోమలు టపీటపీమని చచ్చూరుకుంటున్నాయి. దోమల లోకంలో కలవరం బయల్దేరింది. ఈ హత్యాకాండ ఇలాగే కొనసాగితే దోమలజాతి అంతరించిపోతుందని ఆందోళన పడ్డాయి. 'మనిషి మరీ తెలివి మీరిపోతున్నాడు స్మీ' అని చిరాకుపడ్డాయి. దీనికి విరుగుడుగా ఏదో ఒకటి చెయ్యాల్సిందేనని తీర్మానించుకుని విశాఖ ఏజెన్సీలో 'దోమ మహానాడు'కి పిలుపు ఇచ్చాయి.

❄ ❄ ❄

కోటానుకోట్ల దోమలు జుంయ్ జుంయ్‌మంటూ సభాస్థలంలో ముసిరాయి. దోమ మహానాడు ప్రారంభమైంది.

"ముందుగా ప్రార్థనతో మొదలుపెడదాం" యాంకర్ దోమ చెప్పింది.

ఓ గుప్పెడు ఆడదోమలు లేచి గొంతు సవరించుకున్నాయి.

"అయ్యయ్యో, రోశయ్యా! అన్యాయం చేశావేమయ్యా? నీకీ శాఖే ఇవ్వకపోతే ఎంత గుమ్ముగా ఉండేదయ్యా... య్యా... య్యా...!"

దోమలన్నీ హర్షం వ్యక్తం చేస్తూ రెక్కట్లు కొట్టాయి.

"ఇప్పుడు మన నాయకుడు మాట్లాడతారు" యాంకర్ దోమ.

దోమల నాయకుడు అందరికీ కనిపించేట్టు ఓ గజం పైకెగిరి ప్రసంగం మొదలుపెట్టాడు.

"కామ్రేడ్స్! మనం ఇప్పుడు ఇక్కడ ఎందుకు సమావేశమయ్యామో మీ అందరికీ తెలుసు. రోశయ్యగారి పుణ్యమాని మనందరికీ పోయే కాలం దాపురించిందని కూడా మీకు తెలుసు. ఇవన్నీ చెప్పి మళ్లీ మిమ్మల్ని విసిగించదలుచుకోలేదు..."

"మనుషుల్లా రొటీన్ ప్రసంగాలు మానేసి పాయింట్లోకి రా!" యువదోమలు కేకలు వేశాయి.

# 12.

# అఖిలపక్ష సంగీత సభ



"**న**మస్కారం... మీ టీవీ ప్రేక్షకులకు స్వాగతం... సుస్వాగతం...! మెరుగైన కార్యక్రమాల కోసం తలకిందులుగా తపస్సు చేస్తున్న మీ టీవీ ఈ రోజు మరో వెరైటీ ప్రోగ్రాంని మీ ముందుకు తెస్తోంది. ప్రత్యేక తెలంగాణ అంశం మీద వివిధ రాజకీయ నాయకుల మనోగతాల్ని ఆవిష్కరించే అఖిలపక్ష సమావేశమే ఈ ప్రోగ్రాం. ఓస్... ఇంతేనా!... ఇది మామూలే కదా, వెరైటీ ఏముందని అప్పుడే ఛానెల్ తిప్పేయకండి. ఇది మామూలు అఖిలపక్ష సమావేశం కాదండోయ్... అఖిలపక్ష సంగీత సమావేశం... ఆల్ పార్టీ మ్యూజికల్ మీట్... ఇందులో పార్టిసిపేట్ చెయ్యడానికి వైఎస్, కేకే, కెసిఆర్, నరేంద్ర, చంద్రబాబు తదితర పెద్దలందరూ మన స్టూడియోకి విచ్చేశారు. వారికి మా ధన్యవాదాలు. ఇక కొద్ది క్షణాల్లో కార్యక్రమం ప్రారంభం. కమాన్... ఎంజాయ్!"

❄ ❄ ❄

**కేసీఆర్:** జన్‌పథ్‌కి పోయాను రామా హరీ, అమ్మ దీవించి పంపింది రామా హరీ! మమ్ము దీవించి పంపింది రామాహరీ!

**కేశవరావు:** జన్‌పథ్‌కి పోతేను రామా హరీ... అమ్మ తిట్టి పంపిందండి రామా హరీ!

**నరేంద్ర:** కమిటీని కలిశాము రామా హరీ. వారు మా వెన్ను తట్టారు రామా హరీ!

**చంద్రబాబు:** మీ మాయలూ మోసాలూ రామా హరీ. ప్రజలింక నమ్మరు రామాహరీ!

**విద్యాసాగరరావు:** కొండల బండలు కాదు రామా హరీ, మీరు మా కాళ్లకూ మొక్కాలి రామా హరీ!

**కేసీఆర్:** అమ్మనే నమ్మాము రామా హరీ. అమ్మ దేవత నిజము రామా హరీ!



# 14.
# అంతా మనమంచికే!

పిసిసి అధ్యక్షుడు కేశవరావు మాంచి ఉత్సాహంగా ఉన్నాడు. సంతోషంతో గంగవెర్రులెత్తిపోతున్నాడు. ఆనందంతో తలమునకలై పోతున్నాడు. ఆయనలో ఇంత సీను పండడానికి కారణం ఉంది. పాపం... చాలా కాలంగా ఖాళీగా చేతులు పిసుక్కుంటూ కూర్చున్న నాయకుడాయన. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పిసిసి అధ్యక్ష పదవి అమాంతం ఆయన ఒళ్ళో పడింది. దాంతో ఆయనకి 'కొబ్బరికాయ' దొరికినంత ఆనందం కలిగింది. పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో సదరు పార్టీకి అధ్యక్షుడు కావడమంటే మాటలా... మజాకా? ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎలాగో పార్టీకి ప్రెసిడెంటు అలాగ... వైఎస్సూ, నేనూ సేమ్ టు సేమ్ అని తనకి తానే ఈక్వేషన్ చెప్పుకుని ముచ్చటపడిపోయాడు. 'దొంగ చేతికి తాళాలు ఇచ్చారు' అని నేదురుమల్లి జనార్దన్ రెడ్డి నవ్వుతూనే చురక అంటించినా, కాసింత బర్నాల్ పూసేసుకుని తనపనిలో తాను పడిపోయాడు. ఇంతలో మున్సిపల్ ఎన్నికలు వచ్చిపడ్డాయి.

❄ ❄ ❄

"ఇవి స్థానిక ఎన్నికలు- స్థానిక ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి వెళ్ళడమేంటి? ఎవరైనా వింటేనవ్వుతారు. లోకల్ ఎలక్షన్స్‌కి ముఖ్యమంత్రిగా ఉండి ప్రచారానికి వెళ్ళిన ఘనత శ్రీమాన్ చంద్రబాబుదే. ఆ క్రెడిట్ ఆయనకి మాత్రమే ఉండనిద్దాం. నేను మాత్రం ప్రచారానికి పోనంటే పోను" అంటూ తెగేసి చెప్పాడు ముఖ్యమంత్రి వైఎస్.

దాంతో కేశవరావుకి కొండెక్కినంత ఉత్సాహం కలిగింది. సోనియాగాంధీ డైరెక్టుగా తనకి ఫోన్ చేసి "సీ... మిస్టర్ కేశవరావ్! వైఎస్ ప్రచారానికి వెళ్ళరట. పార్టీ ప్రెసిడెంటుగా మీకు తప్పుతుందా? ఏం చేస్తారో ఏంటో! పార్టీని గెలిపించే బాధ్యత మీ భుజస్కంధాల మీద పెడుతున్నాను. గో ఎహెడ్... బెస్టాఫ్ లక్..." అని దీవించినట్టు ఫీలయిపోయి ఉత్తర క్షణంలో రంగంలోకి దూకేశాడు.

# 17.
# క్యా 'శీను' హై!



"బావా... నేనొచ్చేశా!"

ముద్దుశీను పెట్టిన గావుకేకతో జైలు దద్దరిల్లిపోయింది. సెల్‌ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్న సూరి గిరుక్కున వెనక్కి తిరిగి చూశాడు. శీనుని చూడగానే అతడి మొహం వికసించింది.

"బావా! ఎప్పుడు వచ్చితివీవు? నేతల్, ఖాకీల్ క్షేమమే కదా!" అంటూ పద్యరూపంలో ఆప్యాయంగా పలకరిస్తూ, ముద్దుశీనుని వాటేసుకున్నాడు. ముద్దుశీనులో ఉత్సాహం తన్నుకొచ్చింది. 'కళ్లలో కళ్లుపెట్టి చూడు...' అని పాడుతూ స్టెప్పులేశాడు.

బావా, బామ్మర్దుల ఆత్మీయ, అనురాగబంధాన్ని చూసి తోటి ఖైదీల కళ్లు చెమర్చాయి. ఒళ్లు పులకరించింది. వాళ్లు కూడా గొంతు కలిపారు. "బావలు సైయ్యా!... హాయ్... ఖైదీలు సైయ్యా... రింబోల, రింబోల, రింబోలా... హొయ్, హొయ్" సూరి, శీనుల చుట్టూ గుండ్రంగా తిరుగుతూ పాటలు పాడారు.

పాటకచేరీ అనంతరం చెట్టుకింద తిన్నెమీద సూరి, ముద్దుశీను కూర్చుని కబుర్లలో పడ్డారు. సిస్టరూ, పిల్లలూ ఎలా ఉన్నారని ఆరా తీశాడు సూరి. ముద్దు శీను పొంగిపోయి, "బావా, ఓసారి నీ సెల్ ఇయ్యి" అని సెల్ లాక్కుని శ్రీమతికి ఫోన్ చేశాడు.

"హలో... నేనే మాట్లాడుతున్నా... ఇప్పుడే అత్తారింటికి వచ్చా... నువ్వు కూడా మీ అత్తారింట్లోనే ఉన్నావా!... శభాష్... ఇప్పుడే సూరిబావ నీ గురించి అడుగుతున్నాడు. చిట్టికోడలు ఎలా ఉందని అడుగుతున్నాడు... ఏవిటీ... టీవీ వాళ్లొచ్చారా? సరే, సరే వెళ్లి వాళ్లతో మాట్లాడు... ఇలా రోజూ వచ్చి పోతుండమని చెప్పు... ఇలాగైనా రోజూ న్యూస్‌లో నిన్నూ, పిల్లల్నీ నేను చూసుకుంటూ ఉండొచ్చు... సరే, ఉంటాను" అంటూ సూరివైపు తిరిగాడు.

సూరి తలదించుకున్నాడు.

# 21. మైసూరాయణం



పట్టు వదలని విక్రమార్కుడు ఎప్పటిలాగే శవాన్ని చెట్టుపై నుంచి దించి, భుజాన వేసుకుని సైలంటుగా నడక సాగించాడు. అప్పుడు శవంలోని భేతాళుడు వికవికమంటూ నవ్వి ఇలా అన్నాడు.

“ఓ రాజా! నీ పట్టుదల చూస్తే ముచ్చటేస్తోంది. కానీ, దేనికైనా పట్టూ విడుపూ ఉండాలి. అలాంటి పట్టూ విడుపూ ప్రదర్శించిన మైసూరారెడ్డి కథ చెబుతాను. శ్రమ తెలియకుండా ఉండేందుకు విను.”

❄ ❄ ❄

మైసూరారెడ్డి ఇంటికి వెళ్లే దారిని రాత్రికి రాత్రే అధికారులు మూయించేశారు. స్వగ్రామంలో ఉన్న మైసూరారెడ్డికి ఆ కబురు క్షణాల్లో చేరిపోయింది. “అమ్మ... దొరికావ్రా వైఎస్సు” అని పళ్లు నూరుకున్నాడు. అప్పటికప్పుడే భవిష్యత్ కార్యక్రమానికి పకడ్బందీగా స్క్రీన్‌ప్లే తయారుచేశాడు. వెంటనే అనుచరగణంతో హైదరాబాద్‌కి బయలుదేరి వెళ్లాడు. ఈలోగా మైసూరా రెడ్డి సూచనల మేరకు అన్ని పత్రికలు, టీవీ ఛానెల్స్ విలేకరులకు ఫోన్లు వెళ్లిపోయాయి. జూబ్లీ హిల్స్‌లో మైసూరారెడ్డి ఇంటిదగ్గరికి ఆయన తన అనుచరులతో సహా కార్లలో చేరుకునేసరికి మొత్తం మీడియా అంతా కెమెరాలతో సిద్ధంగా ఉంది.

పిక్నిక్కు వెళ్లిన వాళ్లు సామాను దించినట్టు అనుచరులు డిక్కీల్లోనుంచి పరుపు, దిండూ, బక్కెట్లూ వగైరా సరంజామా దించి రోడ్డుమీదే బిచాణా వేశారు. టీవీ కెమెరాలు పోటాపోటీగా ఆ దృశ్యాల్ని చిత్రీకరించడం ప్రారంభించాయి.

❄ ❄ ❄

“నమస్తే... మీరు చూస్తున్నది టీవీ జీరో... నా పేరు మేరీ అప్పలమ్మ. ఇప్పుడు మనం మైసూరారెడ్డి గారింటి దగ్గర ఏం జరుగుతోందో అక్కడ ఉన్న మా ప్రతినిధి వీరవెంకట సుబ్బారావు ద్వారా తెలుసుకుందాం! సుబ్బా... సుబ్బా... ఏం జరుగుతోందో చెప్పు...!”

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Saradaki**

* * *